TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 91 | 11 ఆదివారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు మోసం చేశారు: వైఎస్ జగన్



- స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ముఖ్యమంత్రి బీసీలకు క్షమాపణ చెప్పాలన్న జగన్
- చంద్రబాబును 'మిస్టర్ 420' అంటూ జగన్ అభివర్ణన
- సూపర్ సిక్స్, విద్యా దీవెన హామీలపైనా విమర్శలు

హైదరాబాద్ హైస్పీడ్ రైల్..


భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



- భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
- ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ అనంతరం ప్రకటన
- ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి

పట్టిసీమ ఫలం..

సీఎం చంద్రబాబుకు కృష్ణా డెల్టా రైతుల కృతజ్ఞతలు



- పట్టిసీమ ద్వారా నీరందించిన సీఎం చంద్రబాబును కలిసిన కృష్ణా డెల్టా రైతులు
- చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్' అంటూ శాలువాతో సత్కరించిన రైతులు

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు జల భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డెల్టా రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి సీఎంను కలిసిన రైతులు.. ఆయనను శాలువాతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్'గా, 'జలప్రదాత'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ...మిగతా 2 లో...



'ప్రభుత్వానికి భయం పట్టుకుంది'.. ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్

- ఢిల్లీలో ఆంక్షలు విధించడంపై కాంగ్రెస్ అభ్యంతరం
- యువత నిరసన హక్కును అడ్డుకుంటున్నారని ఆరోపణ
- మోదీ, అమిత్ షాలపై ప్రియాంకా విమర్శలు
- ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలన్న జైరాం రమేశ్ 2 లో
- ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి..!

ఈసీకి మద్దతుగా మాజీ ఉన్నతాధికారుల ఘాటు లేఖ

- ఎన్నికల సంఘానికి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు
- రిగ్గింగ్ ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని స్పష్టీకరణ
- గతంలో బూత్ కబ్జాలు చూశాం, నేటి వ్యవస్థ పటిష్టంగా ఉందని వెల్లడి
- మీకు విజయాలిచ్చిన వ్యవస్థపైనే ఇప్పుడు అనుమానమా అని ప్రతిపక్షాలకు ప్రశ్న
- నిరాధార ఆరోపణలతో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరచవద్దని హితవు



భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), ఎన్నికల ప్రక్రియలపై ప్రతిపక్షాలు చేస్తున్న 'రిగ్గింగ్' ఆరోపణలపై 124 మంది విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఎన్నికల సంఘాన్ని సమర్థిస్తూ, భారత పౌరులను ఉద్దేశించి వారు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల అక్రమాలపై చేసే ఆరోపణలకు కచ్చితమైన ఆధారాలు ఉండాలని, నిరాధార ఆరోపణలతో ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయవద్దని హితవు పలికారు. ...మిగతా 2 లో...



'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'.. ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

- ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ
- అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ
- మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య
- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు
- రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి

తమిళనాట ఆసక్తికరం...

కాఫీ తాగుతూ కేఫ్‌లో రాహుల్ గాంధీ, సీఎం విజయ్ ముచ్చట్లు

- తమిళనాడు సీఎం విజయ్‌తో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భేటీ
- విజయ్ నివాసంలో గంటపాటు సమావేశమై రాజకీయాలపై చర్చ
- ఓ కేఫ్‌లో కాఫీ తాగుతూ ప్రజలతో కలిసి సెల్ఫీలు దిగిన నేతలు
- తమిళనాడులో కాంగ్రెస్-టీవీకే కూటమి నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం



తమిళనాడు రాజకీయాల్లో శనివారం ఓ ఆసక్తికరమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. క్యాపిచినో, టిరమిసు, కుకీస్.. వీటికి రాజకీయ చర్చలు తోడైతే ఆ వాతావరణం ఎలా ఉంటుందో చెన్నై నగరం ప్రత్యక్షంగా వీక్షించింది. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ మధ్య జరిగిన ఈ భేటీ, ఇరు నేతల మధ్య బలపడుతున్న స్నేహ బంధానికి, రాజకీయ సమన్వయానికి అద్దం పట్టింది.శనివారం ఉదయం చెన్నై శివార్లలోని నీలంకరైలో గల తన నివాసానికి విచ్చేసిన రాహుల్ గాంధీకి సీఎం విజయ్ సాదర స్వాగతం పలికారు. ఇరువురు నేతలు సుమారు గంటపాటు సమావేశమై సమకాలీన రాజకీయ పరిణామాలపై చర్చించారు. కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాకుండా, వారి మధ్య నెలకొన్న స్నేహపూర్వక వాతావరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. ...మిగతా 2 లో...

సీఈసీ వివాదం...

ప్రతిపక్షాల తీరుపై వెంకయ్యనాయుడు అసంతృప్తి

- 13 కోట్ల ఓట్ల తొలగింపు ఆరోపణలు అవాస్తవమన్న వెంకయ్యనాయుడు
- ఓడిపోతే ఈవీఎంలను నిందించడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని విమర్శ



చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పందించారు. విపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయని, రాజ్యాంగబద్ధ సంస్థలను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరికాదని ఆయన హితవు పలికారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ వస్తున్న ఆరోపణలు కేవలం అపోహ మాత్రమేనని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో సీఈసీ, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదన్నారు.

...మిగతా 2 లో...

ధ్రువ్ రాఠీని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

ఢిల్లీలో హై అలర్ట్..!

- ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లోని తన నివాసంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- శనివారం ఉదయం 8 గంటలకు ఈ ఘటన జరిగినట్లు సీజేపీ వెల్లడి
- జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసనలో పాల్గొనేందుకు వెళ్లనున్న నేపథ్యంలో చర్యలు
- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా బెంగళూరులోనూ నిరసనలో పాల్గొన్న రాఠీ
- ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనకు సిద్ధమవుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు ఈ మేరకు అరెస్ట్ చేసినట్లు 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) 'ఎక్స్' ఖాతాలో పేర్కొంది. అయితే, ఆయనను అదుపులోకి తీసుకోవడానికి గల కారణాలపై స్పష్టత లేదు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

‘ప్రభుత్వానికి భయం పట్టుకుంది’.. ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వచ్చిన యువతను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నవారు దేశద్రోహానికి పాల్పడుతున్నట్లేనని వ్యాఖ్యానించారు.ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) వ్యతిరేక నిరసనపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో యువతను అదుపులోకి తీసుకోవడంపై ప్రియాంకా గాంధీ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో స్పందించారు. గతంలో 254 మంది ఎంపీలను ఇబ్బందులకు గురిచేసి, అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులపైనా అదే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేశ రాజధానిని దిగ్బంధించి, రైళ్లు, మెట్రో సేవలను అడ్డుకుని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, అడుగడుగునా తనిఖీలు చేపడుతున్నారని ప్రియాంక ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించుకుంటున్న యువతపై దాడులు చేసి అదుపులోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం సహకారంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో నియంతృత్వ పాలన సాగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ఈ ఘటనలపై స్పందించారు. ఢిల్లీని కోటలా మార్చేశారని, శాంతియుతంగా నిరసన తెలిపే యువతను చూసి ప్రభుత్వం ఆందోళన చెందుతోందని అన్నారు. రాజ్యాంగంలోని 326వ అధికరణం కల్పించిన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. దాదాపు 14 కోట్ల మంది భారతీయుల ఓటు హక్కులు ఇప్పటికే తొలగించారని ఆరోపిస్తూ, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఈ ప్రక్రియను రద్దు చేయాలని పేర్కొన్నారు.

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి..!

మొదటిపేజీ తరువాయి

‘ఓట్ల చోరీ’ జరుగుతోందంటూ ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో శనివారం జరిగిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మాజీ అధికారులు స్పందిస్తూ, “మేం ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్లం కాదు. దశాబ్దాల పాటు మా సర్వీసులో ఎన్నికల నిర్వహణను దగ్గరుండి చూశాం. ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వరకు క్షేత్రస్థాయిలో పనిచేశాం. ఎటువంటి ఆధారాలు లేకుండా ‘రిగ్గింగ్’ అనే పదాన్ని ఎన్నికలపై విసరడం మనందరి ప్రజాస్వామిక విశ్వాసాన్ని గాయపరుస్తుంది,” అని లేఖలో పేర్కొన్నారు.గతంలోని పరిస్థితులను గుర్తుచేస్తూ, “రిగ్గింగ్ ఎన్నికలు ఎలా ఉంటాయో మాకు బాగా తెలుసు. ఒకప్పుడు సినిమాల్లో చూపించినట్లు బూత్‌ల వద్ద కత్తులు, బాహుబలుల దౌర్జన్యాలు, బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లడం వంటివి చూశాం. బూత్ కబ్జాలు సర్వసాధారణం కావడంతో 1989లో పార్లమెంట్ దీన్ని తీవ్రమైన నేరంగా ప్రకటించింది” అని వివరించారు.నేటి ఎన్నికల వ్యవస్థ పటిష్ఠతకు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమని వారు తెలిపారు. “ఒకప్పుడు బూత్ కబ్జాలకు మారుపేరైన బిహార్‌లో 2025 ఎన్నికల్లో ఒక్కచోట కూడా రీ-పోలింగ్ జరగలేదు. ఇది ఆ రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మహిళలు రికార్డు స్థాయిలో ఓటేశారు. ఇది అధికారులు సాధువులుగా మారడం వల్ల జరగలేదు. ఈసీ రూపొందించిన పటిష్ఠ వ్యవస్థ వల్లే సాధ్యమైంది” అని ప్రశంసించారు.ప్రస్తుత ప్రక్రియలో ప్రతి బూత్‌లోనూ అభ్యర్థుల ఏజెంట్లు ఉంటారని, పోలైన ఓట్లపై సంతకాలు చేసి పత్రాలు తీసుకుంటారని, ఏజెంట్ల సంతకాలతోనే మెషీన్లను సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తారని వివరించారు. రిగ్గింగ్ జరగాలంటే వివిధ రాజకీయ పార్టీల ప్రభుత్వాలకు చెందిన వేలాది మంది అధికారులతో పాటు, ఓడిపోయిన పార్టీల ఏజెంట్లు కూడా మౌనంగా ఉండాలని, అంత పెద్ద కుట్ర ఎప్పటికీ సాధ్యం కాదని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలను ఉద్దేశించి “మీరు రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తున్న వ్యవస్థే మీకు గతంలో విజయాలను అందించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీరు వ్యవస్థను అనుమానిస్తున్నారా? కేవలం ఫలితాన్ని మాత్రమేనా? ప్రజలచే తిరస్కరణకు గురైన తర్వాత నిరాధార ఆరోపణలతో ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా తమ ఉనికిని కాపాడుకోవాలని చూడటం సరికాదు” అని వారు ఘాటుగా విమర్శించారు.

‘ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి’.. ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు.గత దశాబ్ద కాలంగా తాను మోదీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతున్నానని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సహా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ.. వారి ప్రధాన లక్షణం పిరికితనమని ఆరోపించారు. వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అందుకే వారు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు.“మోదీ గారూ.. మీకు నచ్చింది చేసుకోండి. 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులను పిలవండి. మా నేతలందరినీ, యువతను, మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు” అని రాహుల్ గాంధీ తన వీడియోలో ఘాటుగా హెచ్చరించారు. తమ వద్ద అవసరమైన సమాచారం ఉందని, రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గడిచిన 10-15 ఏళ్లలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. దేశ యువత ధైర్యాన్ని చూసి గర్వపడుతున్నానని, నిరసనలు కొనసాగించాలని వారికి పిలుపునిచ్చారు.ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని, భారీగా పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్న పోరాటంలో భాగంగానే రాహుల్ ఈ ప్రకటన చేశారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్..

భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు.“రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం” అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం.మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది.ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. అలాగే, దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన ‘కవచ్’ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను 2,633 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి లోక్‌సభలో తెలిపారు.

ధ్రువ్ రాఠీని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

ఢిల్లీలో హై అలర్ట్..!

మొదటిపేజీ తరువాయి

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ జంతర్‌మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాఠీ సిద్ధమయ్యారు. గురువారం బెంగళూరులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలోనూ ఆయన పాల్గొన్నారు.సీజేపీ ఎక్స్ ఖాతాలోని సమాచారం ప్రకారం.. శనివారం ఉదయం 8 గంటల సమయంలో సుమారు 50 మంది పోలీసులు సాధారణ దుస్తుల్లో రాఠీ నివాసానికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారు.సీజేపీ నిరసన నేపథ్యంలో దేశ రాజధానిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నిరసన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులకు బాడీ కెమెరాలు అందించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాసాల వద్ద కూడా భద్రతను పెంచారు.ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా సుప్రీంకోర్టు, మండీ హౌస్ సహా పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. నిరసన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు దక్షిణ ఢిల్లీ డీసీపీ అనంత్ మిత్తల్ ఆయా నగర్ సరిహద్దుకు చేరుకున్నారు. ఢిల్లీలోకి ప్రవేశించే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.అనధికార వ్యక్తులు న్యూఢిల్లీకి రాకుండా అడ్డుకుంటున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకున్నామని అనంత్ తెలిపారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోనూ డ్రోన్లతో నిఘా కొనసాగుతోంది. ఢిల్లీ పోలీసులు, ‘ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్’ (ఆర్ఏఎఫ్) సిబ్బందిని మోహరించారు. భద్రతా కవాతులు నిర్వహిస్తున్నారు.

తమిళనాట ఆసక్తికరం...

కాఫీ తాగుతూ కేఫ్‌లో రాహుల్ గాంధీ, సీఎం విజయ్ ముచ్చట్లు

మొదటిపేజీ తరువాయి

తూర్పు తీర రహదారి వెంట ప్రశాంతంగా ఉండే నీలంకరై ప్రాంతంలో ప్రారంభమైన ఈ భేటీ, అనంతరం సమీపంలోని ఒక కేఫ్‌కు మారింది. అక్కడ ఇద్దరు నేతలు క్యాపిచినో, టిరమిసు, కుకీలు ఆస్వాదిస్తూ.. సాధారణ రాజకీయ సమావేశాలకు భిన్నమైన వాతావరణంలో గడిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో కేఫ్ వద్దకు చేరుకున్నారు. రాహుల్, విజయ్ వారితో సరదాగా ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వీటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.కేఫ్ నుంచి నిష్క్రమించిన అనంతరం రాహుల్ గాంధీ నగరంలోని ఓ హోటల్‌కు చేరుకున్నారు. యువత కోసం ఉద్దేశించిన ‘ఛాత్రోన్ కీ గూంజ్’ తాజా ఎడిషన్‌లో పాల్గొనేందుకు ఆయన చెన్నై పర్యటనకు వచ్చారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు వ్యాప్తంగా లక్ష మందికి పైగా విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

సీఈసీ వివాదం...

ప్రతిపక్షాల తీరుపై వెంకయ్యనాయుడు అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

“రాజీనామా కోరడం తప్పు కాదు, కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు” అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిస్తే తమ ఘనతగా చెప్పుకోవడం, ఓటమి పాలైతే ఈవీఎంలను నిందించడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దానిని వీధుల్లోకి లాగడం దేశ ప్రతిష్టకు మంచిది కాదని అన్నారు. ఎన్నికల సంఘం సభ్యులంతా ఐక్యంగా ఉన్నామని చెబుతున్నా, ప్రతిపక్షాలు ఎందుకు ఆందోళన చేస్తున్నాయో అర్థం కావడం లేదని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు.

కురుమూర్తి స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులు..

దేవరకద్ర అక్టోబర్ 10 వార్తా దీపిక:

తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారిని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ కూడా దర్శించుకున్నారు. లక్ష్మి సహస్ర జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి అక్కడున్న అర్చకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కవిత, కుమారుడు కూతురు పాల్గొన్నారు.

పట్టిసీమ ఫలం.. సీఎం చంద్రబాబుకు కృష్ణా డెల్టా రైతుల కృతజ్ఞతలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పట్టిసీమ ద్వారా గోదావరి వరద నీటిని కృష్ణా డెల్టాకు తరలించి, అదే సమయంలో శ్రీశైలంలో పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు అందించి అన్ని ప్రాంతాలకు న్యాయం చేశారని కొనియాడారు. కేవలం చంద్రబాబు ముందుచూపుతోనే ఇది సాధ్యమైందని, ఆయన కృషితోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలమైందని అన్నారు. పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు సుమారు 500 టీఎంసీల నీటిని తమ ప్రాంతానికి అందించడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రైతుల అభినందనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, వారికి ధన్యవాదాలు తెలిపారు. పట్టిసీమ ద్వారా వచ్చిన నీటితో కృష్ణా డెల్టాలో సిరులు పండించిన రైతుల కృషిని ఆయన అభినందించారు. “పట్టిసీమ లిఫ్ట్ ద్వారా గత 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి వరద నీటిని కృష్ణా బేసిన్‌కు విజయవంతంగా తరలించాం. ఈ ప్రాజెక్టుతో సాధించిన జలవిజయం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఆలోచన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం డెల్టా రైతుల కష్టాలు తీర్చి, సంపద సృష్టించడమే,” అని సీఎం వివరించారు. పట్టిసీమ విజయంతో రెండు ప్రాంతాలకు మేలు జరిగిందని చంద్రబాబు తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లో వినియోగించుకోవడం ద్వారా పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమలోని సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించగలిగామని చెప్పారు. దీనివల్లే రాయలసీమలో ‘కియా’ వంటి ప్రతిష్ఠాత్మక పరిశ్రమలకు కూడా నీటిని అందించడం సాధ్యమైందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంపూర్ణ జల భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇరిగేషన్ క్యాలెండర్‌ను పక్కాగా అమలు చేసి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

సదాశివపేట పట్టణం లోని సిద్దాపూర్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి: జగ్గారెడ్డి, నిర్మల

సంగారెడ్డి : సెప్టెంబర్ 10 వార్తా దీపిక:

కూల్చివేతలు లేకుండా, పాన్ షాప్ లు, పూల దుకాణాలు,మటన్,చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలి

అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచన

సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సిద్దాపూర్ రోడ్డును పరిశీలించారు. ఆర్అండ్బీ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో రోడ్డు నిర్మాణం, వర్షపు నీటి పారుదల, కల్వర్టులు, డ్రైనేజీ పనులపై సమీక్ష నిర్వహించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ కాలనీ చివరి వరకు పలుమార్లు పనులు చేపట్టినా రోడ్డు సమస్య పరిష్కారం కాకపోవడంపై జగ్గారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సిద్దాపూర్ రోడ్డు వేయించానని గుర్తుచేశారు. గత పదేళ్లలో ఈ రోడ్డు విషయంలో ఏం జరిగిందో తెలియదన్నారు. ఇకపై సిద్దాపూర్ రోడ్డు సమస్య పదేపదే చర్చకు రాకుండా పటిష్ఠంగా పనులు చేపట్టాలని సూచించారు.మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ ఈద్గా వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని తెలిపారు. డిగ్రీ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు సాంకేతికంగా సరైన లెవల్స్ తీసుకుని, వరద నీరు, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేలా రోడ్డు నిర్మించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రారంభం నుంచి చివరి వరకు ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా డ్రైన్లు, అవసరమైన చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. కల్వర్టులు అవసరమైన ప్రాంతాలను జగ్గారెడ్డి, నిర్మల స్వయంగా పరిశీలించారు. రోడ్డు వెడల్పు, అందుబాటులో ఉన్న స్థలాన్ని టేపుతో కొలిచి మరీ పరిశీలించారు.కూల్చివేతలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 30 అడుగుల వెడల్పు ఉన్నచోట 30 అడుగులు, 40 అడుగులు ఉన్నచోట 40 అడుగులు, 60 అడుగులు అందుబాటులో ఉన్నచోట 60 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని చెప్పారు. తనకు తెలియజేయకుండా సిద్దాపూర్ రోడ్డులో ఏ డబ్బానూ తొలగించవద్దని స్పష్టం చేశారు. చిరు వ్యాపారులు, పాన్షాపులు, పూల దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పనులు జరగాలన్నారు. సిద్దాపూర్ కూడలిలో ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జంక్షన్ అభివృద్ధి చేయాలని సూచించారు. మధ్యలో విగ్రహం ఏర్పాటుకు అనువుగా సర్కిల్ రూపకల్పన చేయాలని చెప్పారు. రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దాపూర్ రోడ్డు పనులకు సంబంధించి రూ.2 కోట్ల నిధులు మిగిలి ఉన్నాయని, మున్సిపాలిటీలో టీఎఫ్ఐడీసీకి చెందిన మరో రూ.5 కోట్ల నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని సమీక్షలో ప్రస్తావించారు. కలెక్టర్తో సమావేశం అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సరైన లెవల్స్, డ్రైన్లు, కల్వర్టులతో కూడిన 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణం, మండలంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రోజూ ఒక ప్రాంతంలో పర్యటిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. త్వరలో ఊబ చెరువును పరిశీలిస్తానన్నారు.





శనిశ్వరుడిని దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం

ఝరాసంగం, సెప్టెంబర్: 10 :వార్తా దీపిక

శని అమావాస్యను పురస్కరించుకుని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం శనివారం తన సతీమణితో కలిసి పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఝరాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సప్తపురి శని ఘాట్లో శనిదేవుడిని, బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలోని శనిదేవుడిని, కుప్పనగర్ గ్రామంలోని గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వై. తరుణ్, మాజీ జడ్పీటీసీ పండరి నాథ్, రఘునందన్ రెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు మాణిక్ ప్రభు పాటిల్, శంకర్, సత్యనారాయణ, నాయకులు శివకుమార్, ఎస్. గోపాల్, చెంగల్ జైపాల్, కృష్ణ, సంగారెడ్డి, శివన్న, హరీష్, తోగు జాదవ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లారీ ఢీకొని బెన్నూరు విద్యార్థి దుర్మరణం

తాండూర్ సెప్టెంబర్: 10 వార్తా దీపిక :

కీసరలో (బెన్నూరు) బీటెక్ చదువుతున్న విద్యార్థి లారీ ఢీకొని ధర్మరణం,

యాలాల్ మండల్, బెన్నూరు వాసి చంద్రశేఖర్ గౌడ్ (చందు)విద్యార్థుల చదుల నిమిత్తం హైదరాబాదులో స్థిరపడ్డాడు,వారి కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. ఈరోజు ఉదయం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నాగారం శ్రీరామ్ పల్లి చౌరస్తా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో అఖిల్ (20) బిటెక్ విద్యార్థి మృతి చెందాడు, అఖిల్ ఉదయము జిమ్ముకు వెళ్లి తిరిగి వస్తుండగా, గ్యాస్ సిలిండర్లు తీసుకెళ్తున్నటువంటి లారీ వెనకనుంచి ఢీకొటడంతో విద్యార్థి వెనక చక్రాల కింద పడ్డాడు దాంతో తలపై నుండి వెనుక చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. అల్లారుముద్దుగా పెంచుకున్న ఏకైక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొన్న వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



సంగారెడ్డి లో సీబీఎస్ షాపింగ్ మాల్ దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభం

-సినీనటి పాయల్ రాజపుత్ సందడి

సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ :10: వార్తా దీపిక:

చందన బ్రదర్స్ ధమాకా సేల్ కార్యక్రమంలో సినీనటి పాయల్ రాజపుత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి కి రావడం చాలా సంతోషంగా ఉంది సీబీఎస్ దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబ వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, షూటింగ్ కాస్ట్యూమ్స్ కోసం తాను సీబీఎస్లోనే షాపింగ్ చేస్తానని తెలిపారు. ఇక్కడ లభించే డిజైన్లు, వెరైటీలు ప్రత్యేకంగా ఉంటాయని, అందుకే సీబీఎస్ తనకు ఎంతో ఇష్టమైన షాపింగ్ డెస్టినేషన్గా మారిందన్నారు. సీబీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ మాట్లాడుతూ40 ఏళ్ల అనుబంధంతో తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తోందన్నారు. తాము ప్రారంభించిన ప్రతి షోరూంకు స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు.సంగారెడ్డి ప్రజల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలను ప్రత్యేకంగా ఎంపిక చేసి షోరూంను తీర్చిదిద్దినట్లు ఇప్పుడు సంగారెడ్డి ప్రజల కోసం దసరా డబుల్ ధమాకా సేల్ తీసుకొచ్చాము అని తెలిపారు.అన్ని ఆదాయ వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్ దుస్తులను అందించడమే తమ లక్ష్యమన్నారు. అదే తమ విజయ రహస్యమని తెలిపారు. దసరా, దీపావళి పండుగలతో పాటు షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తగ్గింపులు, ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవం సందర్భంగా షోరూంలో భారీగా కస్టమర్లు సందడి చేశారు. ముఖ్యంగా మహిళలు ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ చీరలు, ఇతర వస్త్రాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో షోరూం అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. సీబీఎస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “దసరా డబుల్ ధమాకా సేల్” లో భాగంగా కస్టమర్లకు ఆకర్షణీయమైన ధరల్లో ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.





మాట నిలబెట్టుకున్న మున్సిపల్ చైర్మన్

తాండూర్ సెప్టెంబర్ 10: వార్తా దీపిక :

దసరా పండుగ వెళ్లి వేతనాలు అందక ఆందోళన చెందినా తాండూర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు పోరాటానికి ఫలితం లభించింది,శుక్రవారం ఉదయము వేతనాల కోసం విధులు బహిష్కరించి ధర్నాకు దిగిన కార్మికుల ఖాతాలో అదే రోజు సాయంత్రం వేతనాలు జమ చేయడం జరిగింది. పండుగకు ముందే వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన విషయం తెలుస్తుంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నిరజబాల్ రెడ్డి గారు కార్మికులకు వీలైనంత త్వరగా మీకు రావాల్సిన మొత్తాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు,అదే మాట ప్రకారం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గారితో సంప్రదింపు జరిపి సాయంత్రం లోపు వారి ఖాతాలో వారికి రావలసిన మొత్తాన్ని జమ చేసినట్లు నిరజబాల్ రెడ్డి గారు తెలియజేశారు.కార్మికుల కతాలో జమ చేయడంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్మికులు వైర్పర్సన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గారు మాట్లాడుతూ ఇకపై ఎప్పుడూ కూడా మీకు రావలసిన మొత్తం ప్రతినెలా అందుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ మున్సిపల్ అధికారులు కార్మికులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ప్రభంజనం

తాండూరు: వార్తా దీపిక :

తాండూర్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఐఔఖ గన విజయం సాధించింది. కార్మికుల మద్దతుతో ప్రత్యార్థులపై 190 ఓట్ల మెజార్టీ సాధించి సత్తా చాటింది. ఎన్నికల్లో మొత్తం 330 మంది ఉద్యోగులకు గాను 321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.దాదాపు 97 శాతం నమోదయింది. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా తాండూర్ డిపోలో ఉదయం 5 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఓటింగ్ వేసేందుకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో డిపో పరిధిలో ఎన్నికల సందడి నెలకొంది.పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం 6:30 నుండి 7:30 వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. వెలువడిన ఫలితాల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ టి.డబ్ల్యూ.యు. బాణం గుర్తు అభ్యర్థి నవీన్ గౌడ్ కు స్పష్టమైన ఆదిక్యాన్ని సాధించరు , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్టీయూసీ మద్దతుతో బరిలో నిలిచిన ఐఔఖ విజయం సాధించడంతో యూనియన్ నాయకులు కార్యకర్తలలొ ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ,ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. యూనియన్ల వారిగా ఓట్ల వివరాలు తెలంగాణ వర్కర్స్ యూనియన్ టి.డబ్ల్యూ.యు.తాండూర్ డిపోలో మెజారిటీ 190 ఓట్లు. రాష్ట్రస్థాయిలో వచ్చిన ఓట్లు 247. ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఖ) తాండూర్ డిపోలో వచ్చిన ఓట్లు 57. రాష్ట్రస్థాయిలో వచ్చిన ఓట్లు 224. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (ఎజీవీఖ) తాండూర్ డిపోలో వచ్చిన ఓట్లు 12 రాష్ట్ర స్థాయిలో వచ్చిన ఓట్లు 11.




TGTEL/26/A5513 వార్త దీపిక

కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ :10(వార్తా దీపిక)

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను జర్నలిస్టులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజా పాలన మరింత మెరుగ్గా కొనసాగాలని టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) జర్నలిస్టులు ఆకాంక్షించారు. పేద బడుగు వర్గాల తో పాటు జర్నలిస్టుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. టి యూ డబ్ల్యూ జె -ఐ జె యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను జర్నలిస్టులు క్యాంపు కార్యాలయంలో కలిసి ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుస్తకాలు, పెన్నులు అంద జేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఏ అండ దండా లేని పేద ప్రజలకు పెద్దదిక్కుగా ఉండాలని కోరారు. అందుకు తగిన ఆయురారోగ్యాలను భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లాలో జర్నలిస్టులకు తోడుగా ఉండాలని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని పేర్కొన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ మనస్ఫూర్తిగా స్పందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మతిన్, సీనియర్ జర్నలిస్టు మసూద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దిక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, జర్నలిస్టులు సూర్య వెంకట్, దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తాండూర్ లో ఎఫ్ఎంజిఈ హౌస్ సర్జన్ ల రెండో రోజు నిరసన

తాండూర్ సెప్టెంబర్ 10: వార్తా దీపిక :

సమాన స్టైపండ్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎఫ్ఎంజిఈ హౌస్ అర్జెంటు చేపట్టిన శాంతియుత నిరసన రెండో రోజుకు చేరింది, కొడంగల్ లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో విధులు బహిష్కరించి తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. సుప్రీంకోర్టు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్.ఎం.సి.) ఆదేశాలకు అనుగుణంగా తమకు రావాల్సిన స్టైఫండ్ చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఐఎంజి ఇంట్రన్స్ లతో సమానంగా వైద్య సేవలు అందించినప్పటికీ తమకు సమానమైన స్టైపండు అందడం లేదని ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. స్టైఫెండ్ విషయంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నుంచి తదుపరి అధికారిక ఉత్తర్వులు వచ్చేవరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమాన పనికి సమాన వేతనం అనే నిదానంతో తమ హక్కుల సాధన కోసం పోరాడుతామని ఎఫ్ఎంజిఈ హౌస్ సర్జన్లు తెలిపారు. సంబంధిత అధికారులు తమ సమస్యలపై స్పష్టత, స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే ఈ నెల 14 హైదరాబాద్ లోని డిఎంఈ కార్యాలయం లేదా ధర్నా చౌక్ వద్ద నిరసన చేపడుతామని హెచ్చరించారు.




క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయి: మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్ సెప్టెంబర్ 10: వార్తా దీపిక:

జహీరాబాద్ లో ఘనంగా ప్రారంభమైన జడ్పిఎల్ (గ్రూ) క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు చైర్మన్ శుభాకాంక్షలు జహీరాబాద్ అక్టోబర్ 10: జహీరాబాద్ పట్టణంలో ప్రతి ఏడాది నిర్వహించే ప్రతిష్టాత్మక జెడ్ పి ఎల్ (గ్రూ) జహీరాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఈరోజు శ్రీ బాగారెడ్డి స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. జెడ్పిఎల్ నిర్వాహకులు నయీమ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో యువతకు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. క్రీడలు యువతలో సానుకూల ఆలోచన విధానాన్ని పెంపొందించి, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కునే శక్తిని అందిస్తాయని పేర్కొన్నారు. క్రికెట్ వంటి జట్టు క్రీడలు ఆటగాళ్ల మధ్య పరస్పర సహకారం, స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని మహమ్మద్ యూనుస్ తెలిపారు. మైదానంలో ప్రతి ఆటగాడు తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, జట్టు విజయం కోసం సమిష్టిగా కృషి చేయడం ఎంతో ముఖ్యమని చెప్పారు. వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టు సమన్వయం కూడా విజయానికి ప్రధానమని వివరించారు. ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారుల ందరూ జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన వారని పేర్కొంటూ, ఆటగాళ్లం దరూ గెలుపోటములను సహజంగా స్వీకరించాలని సూచించారు. గెలిచినప్పుడు గర్వపడకుండా, ఓడిపోయినప్పుడు నిరుత్సాహానికి గురికాకుండా, ప్రతి మ్యాచ్ ను ఒక అనుభవంగా తీసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరు చుకోవాలని పిలుపు పలికారు. ప్రత్యర్థి జట్లను గౌరవిస్తూ, నిబంధనలకు అనుగుణంగా, క్రమశిక్షణతో ఆడినప్పుడే నిజమైన క్రీడా స్ఫూర్తి చాటుకున్నట్లుపుతుందని అన్నారు. జహీరాబాద్ లో ప్రతి ఏడాది జెడ్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు, వారి ఆట తీరును మెరుగుపరు చుకునేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే స్థానిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి పోటీల వరకు ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చదువుతోపాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చడంతో పాటు సమాజంలో స్నేహ బంధాలను బలోపేతం చేస్తాయని, యువతలో బాధ్యతయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం లభించాలని, స్థానిక యువత తమ ప్రతిభను నిరూపించుకొని పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని మహమ్మద్ యూనుస్ ఆకాంక్షించారు. క్రీడా కార్యక్రమాల నిర్వహణకు ముందుకొస్తున్న నిర్వాకులను అభినందిస్తూ, జడ్పిఎల్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న అన్ని జట్లు క్రీడా స్ఫూర్తితో ఆడి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎల్ నిర్వాహకులు నయీమ్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు జమ్మిలుదిన్, అక్రమ్, అప్పం శ్రవణ్, విశ్వేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్కత్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.





మహాలయ అమావాస్య సందర్భంగా కేతకి సంగమేశ్వర స్వామికి అభిషేకం

-సాహితీ హాస్పిటల్ ఎండీ మీనా రాము ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ :10(వార్తా దీపిక)

సాహితీ హాస్పిటల్ ఎండీ మీనా రాము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 అమావాస్యల శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి అభిషేకం, ఆంజనేయ స్వామి చందనోత్సవం, అన్న ప్రసాద మహా యజ్ఞంలో భాగంగా శనివారం మహాలయ అమావాస్యను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లిలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడంతో పాటు ఆంజనేయ స్వామికి చందనోత్సవం భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం అన్న ప్రసాద మహా యజ్ఞంలో భాగంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. అన్న ప్రసాద వితరణ సేవ ద్వారా భక్తులకు ప్రసాదం అందజేశారు. భక్తి, సేవాభావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో పాటు అన్నదాన ప్రాముఖ్యతను చాటిచెప్పాయి.



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

జైరాబాద్ సెప్టెంబర్ 10 వార్తా దీపిక :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లాం ఫారోఖి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లాం ఫారోఖి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ లో విమెన్ ఎంపోర్మెంట్ సెల్ మరియు ఎన్. ఎస్. ఎస్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అస్లాం ఫారోఖి మాట్లాడుతూ " ప్రపంచంలో చాలా పండుగలున్నాయని కానీ పువ్వుల తో పూజించే పండుగ బతుకమ్మ పండుగని అన్నారు. " వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లచ్చయ్య, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ రాములు, రాజనీతి శాస్త్ర విభాగదీపతి డాక్టర్ సురేందర్ రియాజ్ ఖాన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు జగన్ మోహన్, డి. ప్రీతి, ఆర్. బాలాజీ,భి.నాగరాజ్,,వీణ ముజఫర్ ఆలీ,తన్వీర్,పోలీస్ ప్రవీణ్, సిద్ధప్ప, ఆర్ మదన్ , మస్రత్, సత్యనారాయణ, ముబీన్, మైరాజుద్దీన్, భవాని,ఇస్రత్ సుల్తానా, ఇర్ఫాన్ బేగం, జోహా, ఫాతిమా బేగం, ఇస్రాత్ ఉన్నిసా, రానా తబస్సుమ్, వుజైఫా మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు శివకోటి హైస్కూల్ విద్యార్థులు

ప్రధానోపాధ్యాయులు నైనాల రాజోలు, అక్టోబర్ 10 వార్తా దీపిక

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా పిఠాపురం లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫెన్సింగ్ పోటీ లలో శివకోటి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు అండర్-19 కేటగిరి నుండి పసుపులేటి మాధురి, బాలం ప్రణతి, అమలదాసు సతీస్ చంద్ర, కొరసిక కార్తిక్ యాదవ్, రేఖపల్లి జస్వంత్ ప్రవీణ్ కుమార్ లు అర్హత సాధించారని శనివారం హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు నైనాల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నైనాల శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ హైస్కూల్ విద్యార్థులు పాల్గొంటారని తెలియచేసారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారు లను పీఎంసీ చైర్మన్ తోలేటి లక్ష్మి , వైస్ చైర్మన్ కోన విజయ రత్నం, మాజీ సర్పంచ్ నక్కా రామారావు, వ్యాయమ ఉపాధ్యాయులు చొప్పల చంద్రశేఖర్ తో పాటుగా ఉపాధ్యాయులు గ్రామపెద్దలు అభినందించారు.



స్టేట్ లెవెల్ కరాటే టోర్నమెంట్ లో మెడల్స్ సాధించినా రారాజు స్టూడెంట్స్

- అభినందించిన స్థానిక ఎస్ ఐ జ్యోతి

అయినవిల్లి, అక్టోబర్ 10, వార్తా దీపిక

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇటీవల అమలాపురంలో నిర్వహించిన కరాటే పోటీలలో 1.ధనుష్ , 2.మహీధర , 3.సోమనాథ్ గోల్డ్ మెడల్స్ సాధించగా 4.శ్రీ పార్థ, 5.వినీత శ్రీ సిల్వర్ మెడల్స్ సాధించారు మెడల్స్ , సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులను స్థానిక అయినవిల్లి మండలం ఎస్సై జ్యోతి సత్కరించి ఇదే విధానం రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని అయినవిల్లి మండలానికి మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థు లకు తెలిజేస్తూ, కరాటే కోచ్ రారాజు ను ఇంకా అనేక మంది యువతీ యువకులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించి ఆరోగ్యం , ఆత్మ రక్షణ పై అవగాహన కల్పించి ప్రమాద సమయాలలో ధైర్యంగా ఎదుర్కొనే సామ ర్థ్యం సెల్ఫ్ డిఫెన్స్ విద్య నేర్పు కోవడం వలన మాత్రమే కలుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించి వారి పిల్లలకు కరాటే నేర్పించాలని తెలియజేశారు, జిమ్ మరియు కరాటే మాస్టర్ రారాజు సెల్ నెం - 96428 77177.

